## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:348 | సోమవారం,జూలై 21, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## జులై 23 -26 మధ్య బ్రిటన్, మాల్దీవుల్లో పర్యటించనున్న ప్రధాని

- కీర్ స్టార్మర్‌తో భారత్-యుకె ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు.
- వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాలపై దృష్టి.
- ప్రాంతీయ, ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై అభిప్రాయాల మార్పిడి.




మిగతాది 2లో

## వరంగల్‌కు క్రికెట్ స్టేడియం మంజూరు చేయండి..

## సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల వినతి



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డిని వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. వరంగల్ జిల్లాకు క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సీఎం సానుకూలంగా స్పందించడంతో ఆయనకు ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యా గ్రంధాలయం

## విచారణ కొనసాగుతుంది...?

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టీ రమేష్ జులై 21**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గ్రంథాలయం తాళాలు పోయిన తలుపులు తెరుచుకుంటాయని అందరికీ తెలిసిన విషయమే, ఈ విషయం జరిగి దాదాపు రెండు నెలలు కావస్తుంది, తాళాలు పోగొట్టినవారిని వదిలివేసిన అధికారులు గ్రంథాలయం ఇద్దరు గుమస్తాలలో ఒకరైన విజయ్ కుమార్ ను మాత్రం మెమో పేరుతో క్రమశిక్షణ చర్యలు చేపట్టిన ఉన్నతాధికారులు సదరు విషయంపై విచారణ కొనసాగుతుంది అని కార్యనిర్వహణాధికారి సి బి సి ఐ డి మాదిరిగా విచారణ చేయడం జరుగుతుందని తెలుస్తుంది,

మిగతాది 2లో



## ప్రజలు స్పష్టమైన మార్పును గమనిస్తున్నారు

### కేంద్ర మంత్రి పెమ్మసాని



- వారు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పరిపాలన, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
- పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, సంవత్సర కాలంలో సుపరిపాలన కంటే "సూపర్ పాలన" అందించామని, ప్రజలు గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన మార్పును గమనిస్తున్నారని తెలిపారు.
- గొడవర్రు గ్రామంలో సుమారు రూ. 4.5 కోట్లతో రోడ్డు నిర్మాణం, కొంతమందికి ఇళ్ల స్థలాల మంజూరు వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

2లో

## రాష్ట్రంలో రాక్షస పాలన




- వైసిపి నాయకులనే టార్గెట్ చేస్తున్నారు
- పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపే
- మాజీ డిప్యూటీ సీఎం, వైసిపి పిఏసి సభ్యులు ఎస్.బి.అంజాద్ భాష

కడప : కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత రాష్ట్రంలో నియంత, రాక్షస పాలన కొనసాగుతోందని మాజీ డిప్యూటీ సీఎం, వైసిపి పిఏసి సభ్యులు ఎస్.బి.అంజాద్ భాష ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడారు.

2లో

# మద్యం కుంభకోణం..

## వైకాపా ఎంపీ మిథున్ రెడ్డికి రిమాండ్

- నిందితుడు: వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి (కేసులో ఏ4).
- అరెస్టు: శనివారం సిట్ అధికారులు అరెస్టు చేశారు.
- కోర్టు తీర్పు: విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది.
- రిమాండ్ గడువు: ఆగస్టు 1 వరకు.
- తరలింపు: రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్నారు.



మిగతాది 2లో



## కోనసీమ వివాహిత హత్య కేసు..

### సుమోటోగా స్వీకరించిన జాతీయ మహిళా కమిషన్

రాజోలు: కోనసీమ జిల్లా వివాహిత హత్య కేసును జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించింది. రాజోలు మండలం బి.సావరంలో రెండ్రోజుల క్రితం ఓ వివాహిత హత్యకు గురైంది. ఆమె తన భర్తతో విడిపోయి వేరే యువకుడితో కొంతకాలంగా సహజీవనం చేస్తోంది. వ్యభిచారానికి ఒప్పుకోలేదని సహజీవనం చేస్తున్న యువకుడే ఆమెను కడతేర్చాడు. ఈ కేసుకు సంబంధించిన 3 రోజుల్లోపు పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని మహిళా కమిషన్ ఆదేశించింది. బాధిత మహిళా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చింది.

## కోస్తా, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు వర్షాలు: అమరావతి వాతావరణ కేంద్రం



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి కొనసాగుతోంది. మరోవైపు ఈ నెల 24 నాటికి ఉత్తరబంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. దీని ఫలితంగా ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## రాజకీయకుట్రలో భాగంగానే మిథున్‌రెడ్డి అరెస్ట్

### వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



2లో

# సంపాదకీయ

## రిటైర్మెంట్ కథనాల వెనక రాజకీయ పాచిక

అన్నివేళలా అందరి చూపు తమ మీద ఉండేట్టు చూసుకోవటం, అదే సమయంలో తమ అసలైన వ్యూహాలను మరుగుపరిచి అప్రధానమైన చర్చలు ముందుకు తోయటం సంఘపరివార్‌కు వెన్నతో పెట్టిన విద్య. అవసరమైన ప్రచారం చేసుకోవటంతో పాటు వ్యతిరేక ప్రచారం లేకుండా చూసుకోవడానికిది పనికి వస్తుంది. సెప్టెంబరు 17తో నరేంద్ర మోడీకి 75 ఏళ్లు నిండుతాయి గనుక ప్రధాని బాధ్యతల నుంచి తప్పిస్తారనే ఒక కథనం ముందుకు రావడానికి అదే కారణం. మీడియా కట్టుకథలని ఆరోపించడానికి వీలు లేకుండా స్వయంగా ఆర్.ఎస్.ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఈ చర్చ తీసుకొచ్చారు. దీనిపైన కావాలని మాట్లాడే వారు కొందరైతే, నిజంగానే ఏదో జరగబోతుంది అని స్పందించేవారు మరికొందరు. వాస్తవానికి ఈ చర్చ కొత్తదేమీ కాదు. ఇంకా చెప్పాలంటే మోడీకి సంబంధించింది మాత్రమే కూడా కాదు. ఆయన కన్నా వారం రోజుల ముందే సెప్టెంబర్ 11వ తేదీకే మోహన్ భగవత్‌కు 75 వస్తాయి. నరేంద్ర మోడీని దించి వేయడం జరుగుతుందనుకుంటే అప్పుడు ముందు ఆయన దిగిపోవాల్సి ఉంటుంది. మరి ఆ ఊసే ఎక్కడా వినిపించడం లేదు. 2004 ఎన్నికల ముందు అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్.ఎస్.ఎస్ అధినేతగా ఉన్న కె.ఎస్.సుదర్శన్, ఎల్.కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి లాంటి వాళ్ళందరూ ఆయన దిగిపోవాలని చెబుతుండేవారు. చివరకు వాజ్‌పేయి భరించలేక "నేను బాగా పని చేసే స్థితిలోనే ఉన్నాను. పదవీ విరమణ ప్రసక్తి లేదని" కుండ బద్దలు కొట్టారు. 2004లో ఓటమి తర్వాత అద్వానీ పాకిస్తాన్‌లో జిన్నాకు కితాబునిచ్చాడని పక్కన పెట్టడం, మళ్లీ తప్పనిసరై 2009లో ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడం చూశాం. మరో ఐదేళ్ల తర్వాత 2013-2014లో అభ్యర్థిగా ప్రకటించటం ఎంత ఆర్భాటంగా జరిగిందో దేశమంతా చూసింది.

## రాజకీయకుట్రలో భాగంగానే

# మిథున్‌రెడ్డి అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

అమరావతి బ్యూరో : రాజకీయ కుట్రలో భాగంగానే రాజంపేట వైసిపి ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని తప్పుడు కేసులో ఇరికించి జైలుకు పంపారని వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. మిథున్‌రెడ్డి అరెస్ట్‌ను ఆయన ఖండించారు. బెదిరింపులు, హింస, లంచాలు, ప్రలోభాలతోనే ఈ కేసు అని జగన్ పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాడే వారి గొంతు మూయించే కార్యక్రమం తప్ప మరొకటి కాదన్నారు. వరుసగా మూడు సార్లు ఎంపిగా ఎన్నికైన మిథున్‌రెడ్డిని బలవంతపు వాంగ్మూలాల ద్వారా తప్పుడు కేసులో ఇరికించారన్నారు.

**లిక్కర్ స్కామ్ పేరుతో అక్రమ అరెస్ట్‌లు : సజ్జల**

లిక్కర్ స్కామ్ పేరుతో అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు ధైర్యం ఉంటే తన హయాంలో జరిగిన లిక్కర్‌స్కామ్‌పై కేంద్ర దర్యాప్తు కోరాలన్నారు. ప్రభుత్వం చెబుతున్న లిక్కర్ స్కామ్‌లో ఒక్క ఆధారాన్ని కూడా గుర్తించలేక పోయయాని స్వయంగా సిట్ బృందమే అంగీకరిస్తోందన్నారు.

**మిథున్‌రెడ్డి అరెస్ట్‌ను స్వాగతించిన పివిఎన్ మాధవ్ :**

లిక్కర్ కుంభకోణంలో వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టును తాము స్వాగతిస్తున్నట్లు బిజెపి రాష్ట్రపార్టీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వెల్లడించారు. రాష్ట్రంలో లిక్కర్ కుంభకోణంపై తొలిపోరాటం తమ పార్టీ చేసిందన్నారు. డిజిటల్ పేమెంట్ లేకుండా లిక్కర్ సొమ్మును దోచేశారన్నారు. రాష్ట్ర పోలీసులు దర్యాప్తును సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని మాధవ్ పేర్కొన్నారు.

**లిక్కర్‌తో పాటు భూ కుంభకోణాలపై కూడా చర్యలు : రెవెన్యూ మంత్రి అనగాని**

లిక్కర్ స్కామ్‌తో పాటు భూ కుంభకోణాలు, ఇతర అవినీతి వ్యవహారాల్లో భాగమైన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజాసేవే ముఖ్యమని, కక్ష సాధింపు చర్యలు తమ విధానం కాదన్నారు. కల్తీమద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, డిజిటల్ పేమెంట్లు లేకుండా వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిన వారిని సిట్ అధికారులు విచారణ జరిపి అరెస్టులు చేస్తున్నారన్నారు.

# మద్యం కుంభకోణం..

## వైకాపా ఎంపీ మిథున్ రెడ్డికి రిమాండ్

మొదటిపేజీ తరువాయి

విజయవాడ: ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ4గా ఉన్న వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల నేపథ్యంలో మిథున్‌రెడ్డిని పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. మిథున్‌రెడ్డిని శనివారం అరెస్టు చేసిన సిట్ అధికారులు.. ఇవాళ విజయవాడ కోర్టు ఎదుట హాజరుపరిచిన సంగతి తెలిసిందే.

అంతకు ముందు సిట్ కార్యాలయం నుంచి విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని నిర్ధరించడంతో అధికారులు ఆయన్ను ఏసీబీ కోర్టు జడ్జి ఎదుట హాజరు పర్చారు. మిథున్‌రెడ్డి అరెస్టుకు 29 కారణాలను సిట్ కోర్టుకు నివేదించింది. సెక్షన్ 409, 420, 120(బీ), రెడ్‌విత్ 34, 37, ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్టు 7, 7ఏ, 8, 13(1)(బీ), 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలిపింది.

సిట్ తరఫున న్యాయవాది కోటేశ్వరరావు, మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది నాగార్జునరెడ్డి వాదనలు వినిపించారు. పోలీస్ కస్టడీకి తీసుకోవాల్సి ఉన్నందున గుంటూరు సబ్ జైలుకు రిమాండ్ ఇవ్వాలని సిట్ తరఫు న్యాయవాది కోరారు. మిథున్‌రెడ్డి వై కేటగిరీ భద్రత కలిగిన ఎంపీ అని, రిమాండ్ విధిస్తే భద్రత దృష్ట్యా నెల్లూరు జైలులో ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. మిథున్‌రెడ్డి ప్యానెల్ స్పీకర్‌గా పనిచేశారని, ఆయన అరెస్టుపై స్పీకర్‌కు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం ఆగస్టు 1 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# ప్రజలు స్పష్టమైన మార్పును గమనిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

కంకిపాడు: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పరిపాలన, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. సంవత్సర కాలంలో సుపరిపాలన కంటే సూపర్ పాలన అందించామని పెమ్మసాని తెలిపారు. ప్రజలంతా గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన మార్పు గమనిస్తున్నారని అన్నారు. ఈ గ్రామంలో సుమారు రూ.4.5 కోట్లతో రోడ్డు వేయడమే కాకుండా, కొంతమందికి ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేశామన్నారు. రూ.4 వేల పెన్షన్‌తోపాటు, ఇంట్లో చదువుకుంటున్న పిల్లలందరికీ తల్లికి వందనం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి ఆర్థికంగా భారమైనప్పటికీ.. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని చెప్పారు. గ్రామానికి పెమ్మసాని రావడం సంతోషమని, ప్రతి ఇంటికి వెళ్లి కూటమిపాలన, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో వైకాపా ప్రభుత్వం చేయని పనులను, కేవలం సంవత్సర కాలంలోనే కూటమి ప్రభుత్వం చేసి చూపించిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

# జులై 23 -26 మధ్య బ్రిటన్, మాల్దీవుల్లో పర్యటించనున్న ప్రధాని

మొదటిపేజీ తరువాయి




న్యూఢిల్లీ : ప్రధాని మోడీ జులై 23 నుండి 26 వరకు యుకె మరియు మాల్దీవులను సందర్శిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఎ) ఆదివారం వెల్లడించింది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆహ్వానం మేరకు ప్రధాని రెండు రోజుల పాటు యుకెలో పర్యటించనున్నారని, అలాగే మాల్దీవుల అధ్యక్షులు ముయిజ్జు ఆహ్వానం మేరకు మాల్దీవులకు వెళ్లనున్నారని ఎంఇఎ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది.

ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, భారత్ -యుకె ద్వైపాక్షిక సంబంధాలపై కీర్ స్టార్మర్‌తో విస్తృత చర్చలు జరుపుతారని ప్రకటన పేర్కొంది. వాణిజ్యం మరియు ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత మరియు ఆవిష్కరణలు, రక్షణ మరియు భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (సిఎస్‌పి) పురోగతిని ఇరుపక్షాలు సమీక్షిస్తామయని పేర్కొంది. ప్రాంతీయ మరియు ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై వారు అభిప్రాయాలను కూడా మార్పిడి చేసుకుంటారని పేర్కొంది. తన అధికారిక పర్యటనలో ప్రధాని మోడీ కింగ్ చార్లెస్ 3ని కూడా కలిసే అవకాశం ఉందని తెలిపింది. జులై 26న జరగనున్న మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకలకు ప్రధాని మోడీని 'గౌరవ అతిథి' గా ఆహ్వానించారని తెలిపింది. తర్వాత ముయిజ్జుతో సమావేశమై పలు అంశాలపై చర్చలు జరుపుతారని పేర్కొంది. ముఖ్యంగా సమగ్ర ఆర్థిక మరియు సముద్ర భద్రతా భాగస్వామ్యం అమలును కూడా ఇరువురు నేతలు సమీక్షిస్తారని పత్రికా ప్రకటన పేర్కొంది.

# ఏఏఐబీ దర్యాప్తుపై నాకు పూర్తి నమ్మకముంది



తనకు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తుపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎయిరిండియా ప్రమాదంపై తుది నివేదిక వచ్చే వరకు ప్రభుత్వం వేచి ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో మొదటిసారిగా ఎయిరిండియా బ్లాక్ బాక్స్ డేటాను విజయవంతంగా డీకోడ్ చేసినందుకు రామ్మోహన్ నాయుడు ఏఏఐబీని ప్రశంసించారు. గతంలో బ్లాక్ బాక్సును డీకోడ్ చేయాలంటే విదేశాలకు పంపే వారని.. కానీ, ఇప్పుడు ఆ పనిని దిల్లీలోనే చేయడం అతిపెద్ద విజయమని పేర్కొన్నారు. ఘటనకు సంబంధించి తప్పుడు ప్రచారాలు చేయొద్దని ఇప్పటికే ఏఏఐబీ పాశ్చాత్య మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేసినప్పటికీ.. అవి తమ స్వలాభం కోసం తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. తుది నివేదిక వచ్చే వరకు విమాన ప్రమాదంపై ఎవరూ ఎటువంటి నిర్ణయానికి రావద్దని పునరుద్ఘాటించారు. నివేదికను క్షుణ్ణంగా అధ్యయనం చేశాక తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారిస్తామన్నారు. కాగా ఏఏఐబీ ఇటీవల 15 పేజీలతో ప్రాథమిక నివేదికను సమర్పించింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని తెలిపింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది.

# అయ్యా గ్రంధాలయుం విచారణ కొనసాగుతుంది....?

మొదటిపేజీ తరువాయి

గతంలో స్వామివారి నిత్యకైంకర్య సేవలు కు స్వామి వారి ప్రసాదములకు సంబందిచిన సరుకులు మరియు నిత్యార్జిత కళ్యాణాల వద్ద కట్న కానుకలు విషయంలో మరియు స్వామివారి దర్శనం టికెట్ల కుంబకోణం విషయంలోకార్యనిర్వహణాధికారి ఏ విధంగా విచారణ చేపట్టారు వారిపై ఏ విధంగా క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు, అని గ్రామస్తులు మరియు భక్తులు ముక్కున వేలు వేసుకుంటున్నారు, దేవాలయం కార్యనిర్వహణాధికారి వారు కోర్టు ఆర్డర్ ను మరియు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వారి ఆర్డర్ ను సైతం పట్టించుకోకపోవటానికి కారణం ఆయన వెనక అయ్యగారి హస్తం ఉంది అని గ్రామస్తులు భక్తులు తెలియజేస్తున్నారు, స్వామి వారి దేవాలయంలో కొంతమంది ఉన్నతాధికారులు గ్రూపు రాజకీయాలకు పాల్పడుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రం వారికి నచ్చిన చోట డ్యూటీలు వేయడం, మిగిలిన వారిని కక్ష సాధింపులకు గురి చేయడం జరుగుతుందని తెలుస్తుంది, దేవాలయంలో చాలా వరకు రికమండేషన్ ద్వారా కనీసం పదో తరగతి కూడా చదువుకొని వారిని అనేక ముఖ్యమైన విభాగాల్లో వారికి ఉద్యోగులుగా డ్యూటీలు ఇవ్వడం జరుగుతుంది, దేవాలయంలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ జాయింట్ కమిషనర్ డి. భ్రమరాంబ అన్ని విభాగాల్లో తనిఖీలు చేయడం జరిగింది,డి. భ్రమరాంబ రాకడ తెలుసుకున్న దేవాలయం ఒక అయ్యగారు మాత్రం ఆ రోజు కనపడకపోవడం ఆశ్చర్యంగా ఉంది. మరొక తర్వాత భాగం మీ జన సముద్రం లో






# రాష్ట్రంలో రాక్షస పాలన

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి నాయకులను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్ష సాధింపే అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్ట్‌లు,లేని లిక్కర్ స్కామ్‌ను సృష్టించి అరెస్ట్‌లు చేస్తున్నారన్నారు. ఆ ప్రక్రియలోనే అంతులేని దారుణ వేధింపులకు కూడా గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ఇంకా ఇలాగే కొనసాగితే ఏ మాత్రం సహించబోయేది లేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ తీరును కచ్చితంగా ప్రజల్లో ఎండగడతామన్నారు. అధికారం శాశ్వతము కాదని, అధికారులు శాశ్వతం కాదని చెప్పారు. మరల అధికారంలోకి వచ్చేది వైసిపి ప్రభుత్వమే అని ఈ సందర్భంగా అన్నారు. మీరు ఒక దుష్ట సాంప్రదాయాన్ని ప్రారంభించారు, రాబోయే ప్రభుత్వాలలో కూడా ఈ దుష్ట సంప్రదాయాన్ని కొనసాగించే పరిస్థితి వస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేదానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాబోయే కాలంలో అంతకు అంత వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ఈ సందర్భంగా అంజాద్ భాష అన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- ఇండ్ల నిర్మాణం చేపట్టివారికి వెంటనే మొదటి దప డబ్బులు విడుదల చేయాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.21) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని,నిర్మాణం చేపట్టిన వారికి వెంటనే మొదటి దప డబ్బులు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయపల్లి సిపిఎం గ్రామ శాఖ సమావేశం కంజర్ల అశోక్ అద్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో అనేకమంది




పేదలు నిరుపేదలు ఎలాంటి ఆధారం లేని వాళ్ళు నిలవ నీడ లేని వాళ్ళు చాలామంది ఉన్నారని,వారందరికీ పార్టీలకతీతంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు లేకున్నా,ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు కుటుంబాలు కాపురాలు ఉంటున్న వారికి మొదటి ప్రాధాన్యతగనే గుర్తించి ఇందిరమ్మండ్లను ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు.జిల్లాలో అక్కడక్కడ రాజకీయాలు చూస్తూ అర్హత ఉన్న ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు.ఇప్పటికైనా పారదర్శకంగా పేదలకు ఇల్లు మంజూరు చేయాలని సూచించారు.ప్రభుత్వం ఇండ్ల బునాది తీయగానే వెంటనే మొదటి దప బిల్లు ఇవ్వాలని,లేకపోతే సొంత డబ్బులు పెట్టుకుని బునాది,బేస్మెంటు నిర్మాణం చేసే పరిస్థితిలో కూడా చాలామంది పేదలు లేరని అన్నారు.అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వమే మెటీరియల్ ఇప్పియాలని అన్నారు.పిల్లాయపల్లి గ్రామంలో రోడ్లు మొత్తం దెబ్బతిని గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి.గుంతలను పూడ్చాలని నెల రోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు ఇస్తే,నేటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.ఇప్పటికైనా రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు.వర్షాకాలం సిజన్ కాబట్టి గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే పరిస్థితి ఉన్నదని,సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని,గ్రామాలలో హెల్త్ క్యాంపులు కూడా నిర్వహించాలని నర్సింహ ప్రభుత్వానికి సూచించారు.ఈ సమావేశంలో సిపిఎం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు,గూడూరు బుచ్చిరెడ్డి,అందెల జ్యోతి,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,శాఖ సభ్యులు పగిళ్ల మల్లారెడ్డి,కాగు నర్సింహ,బాత్కక బిక్షపతి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్



వెల్దండ, జూలై, 21(జనసముద్రం న్యూస్)
అమ్మ వారి అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రజలందరు అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండేలా దీవించమ్మ అని వేడుకున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణావత్ శంకర్ నాయక్ లాల్ దర్వాజా బంజారా కాలనీ లో జరుగుతున్న పోచమ్మ బోనాలలో బాగంగా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న బానావత్ శంకర్ నాయక్, ఈ కార్యక్రమంలో బాలేందర్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ బదిలి

- వికారాబాద్ జిల్లా కొడంగల్ ఎస్సై-2 గా స్థానచలనం
- ఉత్తర్వులు జారి చేసిన పోలీసు శాఖ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూలై 20)
పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్ శనివారం ఇక్కడ నుంచి బదిలీ అయ్యరు ఈ మెరకు పోలీసు శాఖ శనివారం ఉత్తర్వులు జారి చేసింది.పెద్దేముల్ ఎస్సైగా ఒక్క నేల పదిహేను రోజుల పాటు మండలంలో ప్రజలకు సేవల%శీ%దించారు.తాజాగా ఆయనను వికారాబాద్ జిల్లా కొడంగల్ ఎస్సై-2 గా బదిలీ అయ్యారు.కొద్ది కాలంలోనె మండల ప్రజలకు చెరువై పోలీస్ స్టేషన్ కు వచ్చే బధితుల పట్ల ఎంత వినయంగా ప్రవర్తించే వారని పలువురు కొనియాడారు.నేరాలను అరికట్టడంలో నిరంతరము అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవాలందించారని ఆయన సేవలను పలువురు గుర్తు చేసుకున్నారు.

# కారంచేడు సంఘటన జరిగి 40 సంవత్సరములు గడుస్తున సందర్బంగా ఆ మృతవీరులకు ఘన నివాళులు

- అలాంటి సంఘటనలు పునరావృతం అవకుండా బడుగు బలహిన అట్టడుగు వర్గాలు ఒక తాటిపైకి రావాలి
- మీసాల అరుణ్ కుమార్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.21) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-
ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 223వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా చల్లాపురం నారాయణ (నాయకులు,అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చల్లాపురం నారాయణ మాట్లాడుతూ ఈరోజు





కారంచెడు మరణకాండ జరిగి 40 సంవత్సరములు గడుస్తున సందర్భంగా ఆ మృతవీరులకి నివాళులు అర్పించడం జరిగింది.ఆ మరణకాండలో మరణించిన తేల మోషే,తేల ముత్తాయ,తేల యెహోషవా,దుడ్డు వందనం,దుడ్డు రమేష్,దుడ్డు అబ్రహం,దుడ్డు అలిసమ్మ ల పోరాట స్ఫూర్తిని,పోరాట పటిమను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఆ పోరాటానికి స్ఫూర్తినిచ్చింది డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలియజేసారు.ఆ మహనీయుడు బౌతికంగా మనతో పాటు లేకపోవచు కానీ భారత రాజ్యంగా రూపములో ఎప్పుడు బడుగు బలహీన వర్గాలకు తొడుగ నిడగా ఉంటారు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కట్కూరి నర్సింగరావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ),తోక బాలయ్య, బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం,ఇడబ్ల్యూఎస్ కాలనీ),మీసాల రాజేష్ కుమార్,ఎస్ కె పార్టీ,కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్,కాంగ్రెస్ పార్టీ అంజయ్య,బాలనగరం గణేష్ గౌడ్,కృష్ణం రాజు,లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ నూతన ఎస్సై గా భాద్యతలు స్వీకరించిన కడల వేణుకుమార్

- ఉత్తర్వులు జారి చేసిన పోలీసు శాఖ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూలై 20)
వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల నూతన ఎస్సై గా కడల వేణుకుమార్ ని నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారి చేసారు.2024 వ బ్యాచ్ కి చెంధిన కడల వేణుకుమార్ ఆదివారం నాడు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్నీ అవలంబిస్తామనీ, శాంతి భద్రతలని కాపాడటంలో ప్రజలు సహకరించాలని అన్నారు.

## జన్నారం మండలంలో చేపట్టిన అటవీశాఖ అధికారులు విధించిన బారి వాహనాల రాకపోకలను వెంటనే ఉపసంహరించుకోవాలని నిరాహార దీక్ష



జన సముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం
జులై 20 జన్నారం మండలంలోని నేటికీ నాలుగు రోజులుగా భారీ వాహనాల రాకపోకలను అటవీశాఖ చేపట్టిన భారీ వాహనాల రాకపోకలను విధించిన అటవీశాఖ అధికారులు వెంటనే నిషేధించాలని గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్న మద్దతు తెలుపుతున్న భూమచారి కి మద్దతుగా చింతగూడ గ్రామానికి చెందిన అజ్మీరా బద్రీనానాయక్ గారికి మద్దతుగా నాల్గవ రోజు దీక్షకు మద్దతుగా చింత గూడ గల్ఫ్ కార్మికసంఘం మాజీ అధ్యక్షుడు నాయకులు ఆరె యుగంధర్ బీర్పూరి మల్లేష్ లక్ష్మీదేవి ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మంచిర్యాల నుండి ఆదిలాబాద్ నిర్మల్ వెళ్లే రహదారి నుండి భారీ వాహనాల ట్రాన్స్పోర్టేషన్ను యధావిధిగా అమలు చేయాలని వారు నేడు దీక్షా శిబిరం వద్ద వారికి మద్దతుగా నేడు దీక్షలో పాల్గొన్నారు

# మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జూలై 22న జిల్లా స్థాయి సదస్సు సమితి పిలుపు

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)
చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంపుకై మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ముత్తిరెడ్డిగూడెం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి ఈనెల 22న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు సంఘం శ్రేణులు ఇతర సామాజిక పింఛన్ దారులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిన మాదిరిగా వికలాంగుల పెన్షన్లను 6000కు వృద్ధులు వితంతువుల గీతా కార్మికుల బీడీ కార్మికుల ఒంటరి మహిళల పెన్షన్లను 4000 కు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారికి నాయకత్వంలో నిర్వహించే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన ఉద్యమానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు మేరకు ఆదివారం భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన సంఘం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలో ఉన్నప్పుడు మరోలా ప్రవర్తిస్తూ తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అధికారంలోకి వచ్చిన



నెల నుంచే చేయూత పింఛన్లను అన్నింటిని పెంచుతామని వికలాంగులకు అయితే ఆర్టీసీ లోను ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమతవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వృద్ధులకు వితంతులకు గీత కార్మికులకు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు పెంచుతానన్న పింఛన్లు పెంచకుండా పింఛన్దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయూత పెన్షన్లను అన్నింటినీ పెంచాలని ముఖ్యంగా వికలాంగులకు 6000 తీవ్రవైకల్యం కలిగిన వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే 15000 రూపాయల పింఛన్లు ఇవ్వాలని దాదాపు వికలాంగులకు సంబంధించి 25 డిమాండ్లను %ూ×జజ% ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13 న హైదరాబాద్ కేంద్రంగా జరిగే వికలాంగుల చేయూత పెన్షన్దారుల మహా గర్జన సదస్సును విజయవంతం చేసే క్రమంలో భాగంగా భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 22న చేయూత పెన్షన్ దారుల భువనగిరి జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సుకు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నందున జిల్లాలో ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు గీతా కార్మికులు బీడీ కార్మికులు ఒంటరి మహిళలు ఇతర సామాజిక పింఛన్దారులు భారీ సంఖ్యలో తరలిరావాలని తెలిపారు సంఘం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గడ్డం ఖాసిం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జాతీయ నేతను సన్మానించిన నాయకులు



వెల్దండ,జూలై,21(జనసముద్రం న్యూస్)
నూతనంగా ఏఐసిసి సంస్థాగత(డిసిసి అధ్యక్షుల నియామక ప్రక్రియ,పర్యవేక్షణ) విభాగ కమిటీ జాతీయ ఇంచార్జీ నియమితులైన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డిని శనివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న బండారి శ్రీనివాస్ గౌడ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.21) జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లో బోనాల పండుగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరి కుప్పల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

జనసముద్రం న్యూస్ హన్మకొండ జులై 21:
ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను మొహమ్మద్ అజిదా బేగం 38,500 కీర్తిశేషులు తంగడి రాజేశ్వరరావు మరణించగా వారి కుమారుడు సాగర్ 60,000 లబ్ధిదారులు అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లి అప్పులతో బాధపడుతున్న మాకు సీఎం సహాయ నిధి మా నిరుపేద కుటుంబంలో వెలుగు నింపిందంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల శ్రవణ్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్ల బోయిన రాజు యాదవ్ శ్రీపతి మొగిలి రాజేష్ ఎర్రోళ్ల. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు

# పేరుకే ప్రజావాణి నెలలు గడిచిన పరిష్కారం కానీ ఫిర్యాదులు



- ప్రతి నెల ఫిర్యాదుల ప్రాసెస్ ఏ దశలో ఉన్నాయో కలెక్టరేట్ లో నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలి
- స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ

**జన సముద్రం న్యూస్ జూలై 21 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యలు పరిష్కరించడానికి తీసుకువచ్చిన ప్రజావాణి కార్యక్రమం పెద్దపల్లి జిల్లాలో పేరుకే ప్రజావాణి సమస్యల పరిష్కారం నెలలు సంవత్సరాలు గడిచిన పరిష్కారం శూన్యం ఇది పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల ఆవేదన ఇదిలా ఉండగా పెద్దపల్లి జిల్లాకు చెందిన బొబ్బిలి సత్యనారాయణ సహ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ జిల్లా ప్రజల ప్రజా ప్రయోజనార్థం 1. పెద్దపల్లి నుండి మంథనికి వెళ్లే మార్గంలో గల రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై లైట్స్ ఏర్పాటు చేయించాలని తేదీ 16 డిసెంబర్ 2024 రోజున ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతానికి 7 నెలలు గడిచిన ఈ ఫిర్యాదు పై ఎలాంటి పరిష్కారం లేదు. సంబంధిత శాఖ అధికారులు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశం , ఆర్ అండ్ బి జిల్లా అధికారి బావ్ సింగ్ స్పందించడం లేదు. 2. పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ లేఔట్లు అక్రమ గృహ నిర్మాణాలు జరుగుతుంటే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి స్పందించకపోవడంతో బొబ్బిలి సత్యనారాయణ తేదీ :3 ఫిబ్రవరి 2025 రోజున ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే 4 నెలలు గడిచిన ప్రస్తుతం వరకు ఎలాంటి చర్యలు జరగలేదు. 3. ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని పరిమితికి మించి స్కూల్ పిల్లలను ఓవర్ లోడ్ తో ఆటోలో తీసుకెళ్తున్న ఆటోపై ఆటో డ్రైవర్ పై తేదీ: 3 ఫిబ్రవరి 2025 రోజున ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తే 4 నెలలు గడిచిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. 4. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం లోని డిఎల్ పిఓ అధికారి వి. వేణుగోపాల్ పై తేదీ : 21 ఏప్రిల్ 2025 రోజున ఇచ్చిన ఫిర్యాదు పై 3 నెలలు గడిచిన ఇప్పటివరకు ఇలాంటి చర్యలు లేవు ప్రభుత్వ జీవో ఉల్లంఘన పై , అధికారుల తప్పులపై ఫిర్యాదులు ఇస్తే స్పందించని కలెక్టర్ కోయ శ్రీ హర్ష బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధుల మోసాలపై, అధికారుల నిర్లక్ష్యంపై, సమస్యలపై ఒక పౌరునిగా ఫిర్యాదు రూపంలో ప్రజావాణిలో దరఖాస్తు ఇస్తే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులోని అంశాలు వద్దు ? ఫిర్యాదు చూసిన వెంటనే అడిగేది నీకేం లాభం ? నువ్వే ఎందుకు ఇవ్వాలి? నీకేం ఇంతగా అవసరం ? ఇన్నిసార్లు ఈ ఫిర్యాదు పై ఎందుకు తిరుగుతున్నావు ? అసలు నీకు ఏమి కావాలి ? మళ్లీ మళ్లీ ప్రజావాణి కి ఎందుకు వస్తున్నావ్ ? అని విచిత్రంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడతారని బొబ్బిలి సత్యనారాయణ వాపోయారు అంతేకాకుండా ప్రజావాణి కి వచ్చే ప్రజలను కూడా చిన్న చిన్న సమస్యలకు కలెక్టర్ ఆఫీస్ కి వస్తారా ? అంటూ ఉంటారు. ఎప్పుడైతే క్రింది స్థాయిలో అధికారుల స్పందించకపోతనే గ్రామ , మండల , జిల్లా ప్రజావాణి కార్యక్రమాలకు ప్రజలు వస్తుంటారు ఈ చిన్న విషయం కూడా కలెక్టర్ కి తెలియకపోతే ఎలా ? తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ కట్టే ప్రత్యక్ష , పరోక్ష పన్నులతోనే ప్రభుత్వం నడుస్తుందనే విషయాన్ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్మరిస్తే ఎలా? అలాంటి ప్రజలమైన మాకు ప్రతినిధులపై , అధికారులపై , సమస్యలపై , జీవో ఉల్లంఘనలపై , అధికారుల దౌర్జన్యం పై , ప్రజాప్రతినిధుల దౌర్జన్యం పై ,అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నించే హక్కు లేదా ? అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరి దగ్గర నుండి ఎలాంటి పన్నులు వసూలు చేయకుండా ప్రభుత్వ పాలన చేస్తారా మరి? గ్రామ మండల జిల్లా అధికారులు ఏవైతే ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు ఆదేశాలను క్షేత్రస్థాయిలో తప్పకుండా ఆ విషయాలను ఆ పత్రాలను సమర్పిస్తేనే మీకు సేవలు అందుతాయని చెబుతారు. కానీ అదే విధంగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై కనీసం శ్రద్ధ కూడా పెట్టరు. జిల్లా ఉన్నతాధికారులు మండల గ్రామ అధికారులు వారు ఉద్యోగ విధులలో చేసుకొనే కార్యక్రమాలకు వెనువెంటనే పనులు జరిగిపోతాయి ప్రజా సమస్యలు ప్రజావాణిలో ఇచ్చిన పెండింగ్లోనే ఉంటాయి. ఇదేం నిర్లక్ష్యం ఇదేం పక్షపాతం అని ఒక జిల్లా ఉన్నత అధికారి కలెక్టర్ ను సంప్రదిస్తే కూడా జిల్లా ప్రజలకు అలాంటి నిరాశే మిగులుతుంది.



## ప్రభుత్వ పథకాలు , కార్యక్రమాలు ముందా ? ప్రజావాణి ఫిర్యాదులు పెండింగా?

కలెక్టర్ కోయశ్రీ హర్ష తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి చిన్న కార్యక్రమమైనా పథకాలైన క్షేత్రస్థాయి వరకు చేరేలాగా వేగవంతంగా పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదేశాలను క్షేత్రస్థాయి చేరేవరకు పనిచేస్తున్నారు. మరి ప్రజల కొరకు ప్రజలే ఏర్పరచుకున్న ప్రభుత్వంలో అధికారులు ప్రజాప్రతినిధులు సేవకులు అంతిమంగా ప్రజలే యజమానులు అనే విషయం విస్మరిస్తే ఎలా? ప్రజలు ప్రజావాణి చుట్టూ తమ సమస్యలపై నెలల తరబడి తిరగవలసిందేనా ? పరిష్కారం ఎప్పుడు? ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే వెనువెంటనే అధికారికంగా కలెక్టర్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహిస్తారు? వెనువెంటనే గ్రామ మండల జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తారు విచారణ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తారు. అంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు , ప్రజా ప్రతినిధుల , ఆదేశాలే పాటిస్తారా? ప్రజల సమస్యలు పట్టించుకోరా? రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కొరకు చేయాల్సిందే అందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు పనిచేస్తారు. కానీ ప్రజలు ప్రజావాణికి తీసుకవస్తున్న సమస్యలపై వాళ్లు పలుమార్లు ఫిర్యాదిస్తే ఆ ఫిర్యాదు ఏ దశలో ఉంది ? ఎక్కడ ఉంది ? పరిష్కారం అయిందా ? కాలేదా ? ఏ అధికారి దగ్గర ఉంది. తెలియని పరిస్థితి అలాంటప్పుడు ఫిర్యాదు తీసుకునే సమయంలోనే వారి ఫోన్ నెంబర్ అందులో ఉంటుంది ఆ ఫోన్ నెంబర్ కు సమస్యపై అప్డేట్ వారి సమస్య ఏ దశలో ఉంది అనే విధంగా సెల్ ఫోన్ కు మెసేజ్ వెళ్తే బాగుంటుంది కదా ? ప్రజల సమస్యలు తీర్చడానికై టెక్నాలజీని ఉపయోగించరా ? ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రభుత్వం పెట్టే పథకాలకు సమర్పించే దరఖాస్తులను వెనువెంటనే ఆన్లైన్లో చేస్తారు ఎలాంటి పత్రాలు లేకపోతే ప్రజలు ఇబ్బందులు పడాలి మళ్లీ ఆ పత్రాలను తయారుచేసుకొని మళ్లీ ఆన్లైన్లో సమర్పించాలి. కానీ ప్రజావాణిలో ఇచ్చే ఫిర్యాదు పై ఆన్లైన్ ప్రాసెస్ ఎప్పటికప్పుడు కనిపించదు. అంటూ బొబ్బిలి సత్యనారాయణ తన ఫిర్యాదులపై , తాను ప్రజావాణిలో ప్రజలు చేస్తున్న ఫిర్యాదులపై విశ్లేషణతో ప్రజావాణి కి వచ్చి సమస్య పరిష్కారం కాకుండా తిరిగి వెళు తున్న ప్రజల ఆవేదనను తన ఆవేదనను తెలియజేస్తూ ఇక ముందు అయినా ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచకుండా ప్రతినెల ప్రజావాణి పిటీషన్లపై ప్రత్యక్షంగా పరోక్షంగా మానిటరింగ్ ఉండి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేలా కలెక్టర్ చొరవ తీసుకోవాలని బొబ్బిలి సత్యనారాయణ కోరారు

# యూనిటీ పీజీ కళాశాలలో నియామకాల ఎంపిక

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.21) జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ పీజీ కళాశాలలో ప్రస్తుత,గత సంవత్సర విద్యార్థినీ,విద్యార్థులకు నియామకాల ప్రక్రియ ఘనంగా నిర్వహించారు. నిర్మాణ్ వ్యవస్థకు సంబంధించిన ఫాక్ట్ సెట్ హెచ్డిబి ఆర్థిక సేవలు,వీటెకీస్,అక్షయ హెచ్ఆర్ సర్వీసెస్ లు,ఇన్ సురక్ష జీవిత మరియు సాధారణ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులను వివిధ ప్రక్రియల ద్వారా ఎంపిక చేశారు. నియామక ప్రక్రియలు వివిధ సంస్థ ప్రతినిధులు వీర మూర్తి,నవీన్ రెడ్డి,జితేందర్, హరి,అప్సర్,భరత్,ఆనంద్ పాల్గొని చురుకైన




విద్యార్థులను నియామకము చేశారు. కళాశాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 46 మంది విద్యార్థులు రెండు లక్షల నుంచి నాలుగు లక్షల మధ్య ఎంపిక కావడం విశేషం. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి,డైరెక్టర్ సోమచంద్, డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి,ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్.సరిత, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.శ్రీనివాస్ మరియు కళాశాల ఏఓ పి.సునీత, కళాశాల హెచ్వోడి జి.సురేష్ మరియు అధ్యాపక బృందం వీ.రాధ, వీ.లతా, సంపత్, నాగరాణి, యమునా, నరేందర్, ఉమా, క్రాంతి కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో ఘనంగా బోనాల ఉత్సవాలు

- ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.21) జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:-**

గ్రామ దేవతల విశిష్టత,స్త్రీ శక్తికి ప్రతిరూపంగా నిలిచే బోనాల ద్వారా అమ్మవార్లను పూజించడం తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు నిదర్శనమని,తెలంగాణ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా ఆదివారం రోజున మేడ్చల్



నియోజకవర్గం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ అమ్మవారి బోనాల పూజల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ శివ గౌడ్,మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి తెలంగాణ మోడల్ స్కూల్ ఆకస్మిక తనఖీ

- విద్యార్థుల హాజరు ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా పక్కాగా నమోదు చేయాలి...
- జిల్లా విద్యాధికారి డి. వాసంతి



**జనసముద్రం న్యూస్ జులై 21 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా విద్యాధికారి డి. వాసంతి ఆక స్మికంగా తనఖీ చేశారు. విద్యార్థుల్లో హాజరు ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా పక్కగా నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి డి. వాసంతి తెలిపారు. పాఠశాలలోని లైబ్రరీని, సైన్స్ ప్రయోగ శాలను, జిల్లా విద్యాధికారి డి. వాసంతి పరిశీంచారు. ఉపాధ్యాయులు లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ ను ఉపయోగించి విద్యార్థుల్లో శాస్త్రియ ఆలోచనలు, సైన్స్ దృక్పతాలను అలవర్చాలని సూచించారు. ఉపాధ్యాయుల బోధన తీరును, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాలను డి. ఈ. ఓ వాసంతి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింతగా పెంచేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్,జీ సీ డి ఓ సునీత,యం ఈ ఓ సత్యనారాయణ, సీఆర్పీ పీ. రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవరకొండ.ఎంకే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**జన సముద్రం న్యూస్ జులై 21 నల్గొండ జిల్లా.దేవరకొండ**




దేవరకొండ లోని ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రవి తెలిపారు. పీహెచ్డీ. నెట్. సెట్. బోధన అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుందని అన్నారు. తెలుగు. 1. ఇంగ్లీష్. 1. హిస్టరీ. 1. ఎకనామిక్స్. 1. పొలిటికల్ సైన్స్. 1. కామర్స్. 2. కంప్యూటర్ సైన్స్. 2. జువాలజీ. 1. బోటనీ. 1. పోస్టులకు అర్హత గల అభ్యర్థులు ఈనెల 22 వరకు దరఖాస్తుల చేసుకోవాలని అన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన యొనుముల మురళీధర్ రెడ్డి

**జనసముద్రంన్యూస్, జూలై 21**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పల్నాడు జిల్లా గురజాల కు వైసీపీ నాయకులు యొనుముల మురళీధర్ రెడ్డి ని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నియమించటం జరిగింది. ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 80వ బూత్ పరిధిలో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, జూలై 21, మాచర్ల**





మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 80వ బూత్ పరిధిలో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెహ్రూనగర్ యూనిట్ ఇంచార్జ్ సీత అంజయ్య, 3వ వార్డు అధ్యక్షుడు కందుల నారాయణ రెడ్డి, 4వ వార్డు అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వర్లు మరియు దుర్గా పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా వారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన పిమ్మట చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.

# ఆగస్టు మొదటి వారంలో సాగునీరు విడుదల: ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**జనసముద్రంన్యూస్, జూలై 21**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఆగస్టు మొదటి వారంలో వరి పంటకు సాగునీరు విడుదల చేస్తామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్ లో శనివారం ఆయన మాట్లాడుతూ మరో పది రోజుల్లో సాగర్ పూర్తిగా నిండుతుందన్నారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ. 344 కోట్ల రూపాయలతో చివరి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో మేజర్, మైనర్ కాలువల్లోని సిల్టు, తూటికాడ తొలగింపు, గేట్ల రిపేరు చేయడం జరిగిందని తెలిపారు.

# టిడిపి లో విషాదం... గుండెపోటుతో టిడిపి కార్యకర్త నంబూరి శేషగిరిరావు మృతి

**జన సముద్రం న్యూస్, జూలై 21**



2024 సార్వత్రిక ఎన్నికల రోజున రెంటచింతల మండలం పాల్వాయి గేటు గ్రామంలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ధైర్యంగా ఎదుర్కొన్న టిడిపి నేత నంబూరి శేషగిరిరావు ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఆనాడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పగలగొట్టే ప్రయత్నాన్ని అడ్డుకోవడంలో శేషగిరిరావు చూపిన ధైర్యం గుర్తుంచుకోదగ్గదని పలువురు నేతలు పేర్కొన్నారు. ఆయన మృతి మాచర్ల టిడిపి కి తీరని నష్టమని తమ సంతాపాన్ని ప్రకటించారు.

# కూటమి పాలన మోసాల మయం

- ఎన్నికల హామీల అమలు లో కూటమి ప్రభుత్వం విఫలం..
- ప్రభుత్వ వైఫల్యాలను తెలియచెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో...
- శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి, బాలసుబ్రమణ్యం

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ జులై 21**

కూటమి పాలన మోసాల మయం అయిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం వండాడి గ్రామం కదిరివాండ్లపల్లె లో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాధ రెడ్డి అధ్యక్షతన జరిగిన చిన్నమండెం మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి ,వైస్ ఎంపిపి ఏజాస్, సర్పంచుల సంఘ అధ్యక్షుడు ముసల్ రెడ్డి, సీనియర్ నాయకులు రంగారెడ్డి, పడమటి కోన బాబు రెడ్డి, మండల ,గ్రామ నాయకుల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికలలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారన్నారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, బడుగు బలహీన వర్గాలకు 50 ఏళ్లకు పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం పనిచేసి ప్రజల హృదయాలలో శాస్వితంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పధ్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ బృహత్తర కార్యక్రమం పై గ్రామాలలో సమావేశాలు నిర్వహించి



కార్యక్రమాన్ని అందరికీ తెలియ జేయాలన్నారు.గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామం లో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు. గతంలో జగన్ హయాంలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, గత జగన్ పాలనకు, నేటి కూటమి పాలన కు గల వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియచేయాలన్నారు. తమ హయాంలో అర్హులందరికీ ఇళ్ళు ఇచ్చామని, రహదారుల నిర్మాణాలు పెద్దఎత్తున చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు

### బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ ని విజయవంతం చేయాలి...

ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి చిన్నమండెం మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ %ు=% కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

### కార్యకర్తలు, నాయకుల కష్ట నష్టాలలో తోడుగా ఉంటా...

కార్యకర్తలకు, నాయకులకు కష్ట నష్టాలలో తోడుగా నిలుస్తామని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.తనను ఆదరిస్తున్న కార్యకర్తలు, నాయకులు మేలుకు జీవితాంతం ఋణపడి వుంటానని , ఏ గ్రామమంలో నైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమవుదామన్నారు.నాయకుల,కార్యకర్తల సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేసుకుని ఒకరికొకరం తోడుగా వుందామన్నారు.ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడేలా పని చేద్దామన్నారు.

### గాలిలో చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు: మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి

చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు143 హామీలు గాలిలో కలిసాయని మాజీ ఎంఎల్ఏ, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలలో చెప్పిన ఏ హామీని ఏడాది దాటినా అమలు చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో బాండ్లు కూడా కూటమి నేతలు అందించి ప్రజలను మభ్యపెట్టారన్నారు. చంద్రబాబు కంటే పెద్ద అవినీతి పరుడు ఎవరూ లేరన్నారు. ఏడాది కాలంలోనే రూ 1.75 లక్షల కోట్లు అప్పులు చంద్రబాబు చేశారన్నారు.

### అధికార పార్టీ నేతల అక్రమాలను ప్రజలకు తెలియచేయాలి:జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం

అధికార పార్టీ నేతల అక్రమాలను ప్రజలకు తెలియచేయాలని జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి



బాల సుబ్రమణ్యం అన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అని చెప్పి చంద్రబాబు ప్రజలను మోసగించారన్నారు. కరెంట్ బిల్లులను ఇప్పుడు పెంచి ప్రజల నెత్తిన భారం మోపుతున్నారన్నారు. రేషన్ బండ్లను తొలగించడం తో రేషన్ కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పాలనలో పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు.

### పార్టీ పిలుపునిచ్చిన ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేద్దాం:వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి

పార్టీ పిలుపునిచ్చిన ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేద్దామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాధ రెడ్డి అన్నారు. కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషితో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి చిన్నమండెం మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుదామన్నారు.

### ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు ను ఖండించిన నేతలు...

ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అక్రమంటూ నేతలు ఖండించారు. ఎటువంటి ఆధారాలు లేకున్నా లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ ను అరెస్ట్ చేశారన్నారు.

### ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ క్యాడర్...

చిన్నమండెం మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో ను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు రాజారెడ్డి,శివారెడ్డి, చందు,గఫార్,ఎంపిటిసి శ్యామ్, సర్పంచ్ లక్ష్మి రెడ్డి, చంద్రారెడ్డి,మాజీ డైరెక్టర్ రమణ, దేవేంద్ర రెడ్డి, శ్రీరాములు, మాజీ సర్పంచ్ అమ్మాజీ, అన్వర్, రమణా రెడ్డి,రామ్మోహన్, షఫీ, మాజీ ఎంపిటిసి వెంకట్రామి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయిపీర్, మహబూబ్ బాష, రామాంజులు రెడ్డి, ఎంపిటిసి స్వామి, రామూర్తి, విశ్వనాధ రెడ్డి, గురుమూర్తి, విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ తిమ్మారెడ్డి, ఎంపిటిసి రమణ, కృష్ణారెడ్డి, జయశంకర్ రెడ్డి,మల్లికార్జున, సర్పంచ్ నజీర్ అహమ్మద్,జహీర్, యేహియా ఖాన్, బురాన్ ఖాన్,సిబకతుల్లా, జిల్లా విజిలేన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు ముక్కా అంజనప్ప, అంజి, నాగశేషా రెడ్డి,సర్పంచ్ జగన్నాధ రెడ్డి, రామచంద్రా రెడ్డి, తిరుపతి నాయుడు,నరేష్ నాయుడు, ఎంపీటీసీ రెడ్డెప్ప,సర్పంచ్ సుధాకర్, నర్సరీ రమణ, యూత్ లీడర్ జగదీశ్వర్ రెడ్డి,సీతాపతి రెడ్డి, సర్పంచ్ అఫ్రోజ్, ఎంపీటీసి వెంకటప్ప నాయుడు, సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, జెసీబీ శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు

## బేపారి బషీర్ ఖాన్ కు ఘనంగా నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 21**

పెద్దాయన హాజీ బేపారి బషీర్ ఖాన్ పార్థవ దేహానికి రాయచోటిలోని వారి స్వగృహం నందు లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు... వారి కుమారుడు బేపారి మహమ్మద్ ఖాన్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...

## ఘనంగా విరుపాక్షమ్మ అమ్మవారి బోనాలు



**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జులై 21**

ఆంధ్రప్రదేశ్ రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వగ్రామమైన చిన్నమండెం మండలం బోరెడ్డి గారి పల్లె లో వెలసిన శ్రీ విరూపాక్షమ్మ అమ్మవారి బోనాలు మంత్రిగారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడం, అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండలం నుండి టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నరసింహులు, జిల్లా మీడియా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులు తిమ్మిరెడ్డి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు

## జలదంకి లో జరిగిన అగ్రిగోల్డ్ బాధితుల అవగాహన సదస్సు





- ముఖ్య అతిథిగా హాజరైన వి.తిరుపతి రావు

**జనసముద్రంన్యూస్, జూలై 21**

జలదంకి లో అగ్రిగోల్డ్ బాధితుల అవగాహన సదస్సు ఆదివారం జరిగింది. ఈ సదస్సు కు వి.తిరుపతిరావు ముఖ్య అతిథిగా విచ్చేసినారు. మాల్యాద్రి సదస్సు ను ఏర్పాటు చేసి నిర్వహించారు. ఈ సదస్సులో జి.వి. ప్రసాద్ రావు, శంకరయ్య , రాధాక్రిష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పై చర్చించడం జరిగింది.

## దాశరధి అభ్యుదయం-సాహితి స్ఫూర్తి సమాజానికి అవసరం




**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.21)**
**జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-**

దాశరధి అభ్యుదయం,సాహితీ స్ఫూర్తి సమాజానికి అవసరమని కవి,సీనియర్ సబ్ ఎడిటర్ పున్న సుదర్శన్ అన్నారు.త్రివేణి సాహితి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున దాశరథి శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.సాహిత్యాన్ని విశ్లేషిస్తూ కొనియాడారు.ఈ సందర్భంగా గడ్డం పాండు రంగం ఆలపించిన గేయం అందర్నీ ఆలరించింది.దాశరధి తెలంగాణ మహాకవి అని,ప్రొఫెసర్ తడక యాదగిరి అన్నారు.ఆయన సంతాప సభతోనే త్రివేణి సాహితీ సంస్థ మొదలైందని గుర్తు చేశారు.ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయడంతోనే నేటి పిల్లలకు సాహిత్యం పై మక్కువ పెంచవచ్చు అన్నారు.డాక్టర్ పాండాల మహేశ్వర్,వడ్డేపల్లి రాజే శ్వర్లు దాశరథిపై కవిత్వాలను వినిపించారు.ఈ కార్యక్రమంలో పట్నం కృష్ణ కుమార్,గజ్జల రామకృష్ణ,వలమల్ల యాదగిరి,దొంతుల మోని భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.21)**
**జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ 20.07.2025 ఆదివారం రోజు మధ్యాహ్నం సుమారు12 గంటలకు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఘట్కేసర్ లోని బాలాజీ నగర్ లో ఓ ఇంటి పక్కన బహిరంగ ప్రదేశంలో ఒక వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నట్టు విశ్వనీయ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి నిందితుడు తుల్పనారి జైహింద్ గౌడ్ తండ్రి బిక్షపతి వయసు 51 సంవత్సరాలు ఇంటి నెంబర్ 2-129/3 బాలాజీ నగర్ ఘట్కేసర్ మేడ్చల్ మల్కాజ్ గిరి నివాసి అక్రమంగా మద్యం అమ్ముతుండగా పోలీసులు నిందితుని పట్టుకున్నారు.అతని విచారించగా సమీపంలోని వైన్స్ షాపుల నుండి మద్యం కొనుగోలు చేసి సులభంగా డబ్బు సంపాదించడానికి బ్లాక్ లో మద్యం అమ్ముతున్నట్లు నేరం ఒప్పుకున్నారు.ఈ వ్యక్తి నుండి ఇంపీరియల్ బ్లూ (180 ఎమ్ ఎల్ ఎల్)-30 సీసాలు,ఆఫీసర్ ఛాయిస్ (180 ఎం ఎల్)..12 సీసాలు,మూడు కేకే ఫైన్ విస్కీ (180 ఎం ఎల్))24 ఇద్దరు మధ్యవర్తుల సమక్షంలో 66 సీసాలు స్వాధీనం చేసుకొని,ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా మీడియా కు పోలీసులు తెలియజేశారు.

## యర్రబాలెం లో జరిగిన "సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, జూలై 21, వెల్దుర్తి మండలం**

ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం" మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించారు. అలాగే గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి, వాటిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టి కి తీసుకొని వెళ్ళి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ , నలబోతుల రవి, రాయంకుల వెంకట్రావు (రేషన్ డీలర్), రాయంకుల (గ్యాస్) కోటేశ్వరరావు, రాయంకుల శ్రీను (గుంటూరు శ్రీను), రాయంకుల కిరణ్, ముప్పిపల్లి బాబు, గురవయ్య మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వన భోజనాలు మెహందీ సంబరాలు





**జనసముద్రం న్యూస్ జూలై 21 కరీంనగర్ జిల్లా గంగాధర**

గంగాధర మండలం మధురానగర్ పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. కుల బంధువులు వారి కుటుంబ సభ్యులు మరియు బందు మిత్రులు పిల్లలు అందరూ సంతోషంగా ఆటపాటలతో గడిపారు. భర్తలు వారి భార్యలకు మెహందీ పెట్టి అలంకరించారు. ఆట పాటలతో కుల సభ్యులు అందరూ కలిసి సంతోషంగా వనభోజనాలు కార్యక్రమం ముగించారు

# వరికెపూడిశెల పల్నాటి ప్రజల జీవన్మరణ సమస్య : పులిమల రూబెన్

**జనసముద్రంన్యూస్, జూలై 21, వెల్దుర్తి మండలం**

పల్నాటి ప్రాంతంలో తాము నమ్ముతున్న పార్టీల పట్ల వారికున్న గౌరవం మరీ అమాయకులుగా మారుస్తుందేమో అనిపిస్తుంది. వరికపూడిశెల పల్నాటి ప్రజల జీవన్మరణ సమస్య అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ అన్నారు. దానికోసం పార్టీలను కొంత సేపు ప్రక్కన పెట్టి ప్రజలందరూ సమిష్టిగా కదిలితేనే ఫలితం దక్కుతుంది తప్ప, తలా ఒక ఆలోచన చేస్తే ఫలితం ఇదిగో ఇలాగే ఉంటుంది. పల్నాటి ప్రజలకు నీరివ్వాల్సిన అవసరాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణ సమయం లోనే నాడు ఏర్పాటు చేసిన కోస్లా కమిటీ తన నివేదికలో గుర్తించింది. దగ్గర దగ్గరగా 60 ఏండ్ల పై మాటే. అన్నే ళ్ళైనా పట్టించుకోని ప్రభుత్వాలకు నిధులు కేటాయించటాలు ప్రజల కంటితుడుపు చర్యే గాని, నిజమని అనుకోవడమంటే పల్నాటి ప్రజల అమాయకత్వమే అనుకోవాలి. అసలు వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టెందుకు ఫారెస్ట్ అనుమతులు గత సంవత్సరంలోనే వచ్చాయి అన్నారు. మరి ఆరు సంవత్సరాల క్రితమే నిధులు ఏ ప్రాతిపదికన మంజూరు అయ్యాయి? కృష్ణా డెల్టా క్రింద మంజూరైన బడ్జెట్ లో వరికపూడి శెల ప్రతిపాదన ఏమైనా



వుందా? అదేది లేకుండా ఆ డబ్బులు వరికపూడి శెల కు ఎలా ఖర్చు పెడతారు? వరికపూడిశెల ప్రాజెక్ట్ కి, కృష్ణా డెల్టా కి ఏమిటి సంబంధం, ఇలా ప్రజ లను ఎందుకు గందరగోళం లో నెడుతున్నారు? అంటే లేని దాన్ని ఉన్నట్టుగా ప్రజల మనసుల్లో జొప్పించడం మంచిది కాదేమో. అదే నిజమైతే 80,900 కోట్ల రూపాయలు గోదావరి- బనకచర్ల కు కేటాయించడానికి సిద్దపడ్డ ప్రభుత్వానికి ఫారెస్ట్ వాళ్లకు చెల్లించే 14 కోట్లు చెల్లించడం పెద్ద కష్టమా?వెల్దుర్తి మండలం గంగలకుంట వద్ద నిర్మించిన ఎత్తిపోతల పథకం ఆటకెక్కి ఎన్నో ఏండ్లు అయ్యింది. పునః ప్రారంభానికి నోచుకోక అక్కడ పెట్టిన ఖర్చుంతా వృధా అయి పథకం నిర్వీర్యమైపోయింది. అది తిరిగి ప్రారంభిస్తే వెల్దుర్తి మండలంలో చాలావరకు నీటి అవసరం తీరినట్లవుతుంది. మిగిలింది బొల్లాపల్లి మండలం. అందులో వరికపూడిశెల ప్రాజెక్ట్ కావాలనుకుంటున్న ఊర్లన్ని గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్ లో భాగంగా ఏర్పడే బొల్లాపల్లి రిజర్వాయర్ లో మునిగిపోయేవే. ఇంకెక్కడి వరికపూడిశెల దాని సంగతి నాయకులు ఇప్పుడు చెప్పలేకపోతున్నారంటే అందులో గల చిదంబర రహస్యం వారికే తెలియాలి. ఒకవేళ చెప్పినా అది గత 35 ఏండ్లుగా చెపుతూనే వున్నారనుకోవడానికే ఎక్కువ ఛాన్స్ ఉంటుంది. అయినా బనకచర్ల సంగతి భగవంతుడెరుగు పల్నాటి ప్రజల చిరకాల కల కలగానే మిగలబోతుందన్న బాధ మాత్రం వరికపూడిశెల సాధన, సారధుల గొంతు నులిమినట్లుగా వుంది. కావాలన్నదాన్ని కట్టరు. ఎవరు కావాలానకపోయిన వారనుకున్న దాన్ని కడతామంటారు. అందుకే ప్రజలు అలోచించి తమకు న్యాయం చేయగల సామర్థ్యం వున్నవారినే ఎన్నుకోవాలని మరీ మరీ గుర్తు చేస్తూ వరికపూడిశెల నిర్మాణం చేపట్టి వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మొదలగు మండలాల ప్రజలకు సాగు, త్రాగు నీరిచ్చి ఆదుకోవాలని, కూటమి ప్రభుత్వం యొక్క మేనిఫెస్టో లో వరికపూడిశెల ను కూడా చేర్చాలని పల్నాటి ప్రజల పక్షాన ముఖ్యమైన డిమాండ్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు.

# బండమిదపల్లిలో సహకార సంఘం మహాసభ.

**కుందుర్పి, జూలై 21, జన సముద్రం.**

మండలం పరిధిలోని బండిమీద గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం తొమ్మిదవ మహాసభను ఆదివారం నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షులుగా కుందుర్పమ్మ సభాధ్యక్షులుగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి సెంటర్ సి ఓ ఓ అయిన జే, మురళీకృష్ణ ఏపీ ,మాస్ ,గోపాల్ రాజు ముఖ్య అతిథిలుగా హాజరుఅయారు. మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ కార్యక్రమం రైతులు వ్యవసాయంతో పాటు వ్యాపారం కూడా చేసుకుంటేనే లాభదాయకంగా ఉంటుందని గుర్తు చేశారు. రైతులందరూ కలిసి మెలిసి సహాయ



సహకారాలతో రైతు అంగడిలను ముందుకు తీసుకుపోవాలని మనం పండించే పంటను మనమే మన అంగడికి తీసుకొని గిట్టుబాటు ధర కల్పించి వ్యాపారం చేస్తే మంచి లాభాలు వస్తాయని తెలిపారు.రైతులు దళారుల దగ్గర మోసపోకుండా రైతు స్వయంగా వ్యాపారాలు చేసుకుంటే అధిక లాభాలను పొందవచ్చును అని సూచించారు. గోపాలరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ .ఈ మహాసభ చాలా బాగా నిర్వహించుకున్నారని పేర్కొన్నారు. మీరు అందరూ కలిసిమెలిసి ఇంకా అధిక లాభాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రైతు పండించే ప్రతి పంటను ఇస్తే మీకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మండల టీం లీడర్ ,జి, వెంకటేశులు కొత్తగా ఎంపికైన బిఒడి ,మెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా సభ్యులందరితో కూడా పండించిన పంటను మా ఎఫ్ఓకే అమ్మతోమని కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరాలపై దాడులు నిర్వహించిన ఎస్సై.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 21 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**

ఏలూరు డిఎస్పి శ్రీ డి శ్రావణ్ కుమార్ యొక్క ఆదేశాలపై భీమడోలు సిఐ శ్రీ యు జే విల్సన్ యొక్క ఆధ్వర్యంలో ఆదివారం నాడు ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ కి వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ మరియు వారి యొక్క సిబ్బందితో కలిసి ద్వారక తిరుమల మండలం ఐ ఎస్ రాఘవ పురం గ్రామం శివారులో కోడి పందేల స్థావరంపై దాడులు నిర్వహించగా 15 మంది



వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 04 కోడి పుంజులు, 10 మోటార్ సైకిల్స్ 20,670/- రూ.లను స్వాధీనం చేసుకొని వారిపై ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలియ చేసినారు ఈ సందర్భంగా ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు అనగా కోడి పందాలు, పేకాట లు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా కోడిపందాలు పేకాటలో నిర్వహిస్తున్నటు వంటి సమాచారాన్ని డయల్ 112 కు గాని లేదా ద్వారక తిరుమల ఎస్సై యొక్క ఫోన్ నెంబర్ 9440796653 నకు సమాచారం అందించిన ఎడల చట్ట ప్రకారం జూదరులపై చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించాలి






- **పోతంశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.21) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

ఆగస్టు 3 మరియు 4 న జేఎన్ స్టేడియం హనుమకొండలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషుల,మహిళల,అండర్ -20, 18,16 మరియు 14 బాల బాలికల సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో పాల్గొను,యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపికలు ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల( బాలురు) భువనగిరి మైదానంలో ఉదయం 8.30 ని.లకు జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రారంభమయ్యాయి.ఇట్టి పోటీలను జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ఎంపిక కాబడిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో విజయం సాధించి,జిల్లాకు మంచిపేరు తేవాలని కోరారు.ఇట్టి పోటీలలో జిల్లా నలుమూలల నుండి 150 మంది క్రీడాకారులు హాజరై పోటీల్లో పాల్గొన్నారు.తదుపరి బాల బాలికలకు వేరువేరుగా 100, 200, 400, 600, 800, 1000, 1500, 5000 మీటర్లు, లాంగ్ జంప్,షాట్ పుట్ నందు బాల బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించి,ఉత్తమ ప్రతిభ కనబరిచిన అథ్లెట్స్ ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.రాష్ట్ర స్థాయి ఎంపిక కాబడిన అథ్లెట్స్ ఒరిజినల్ వయస్సు ధ్రువీకరణ పత్రం విధిగా సమర్పించవలెను. స్వంతంగా రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరుకావాలి. భోజన,రూమ్ వసతులు కల్పించబడవు (పూర్తిగా వ్యక్తిగతంగా చూసుకోవాలి) పోటీలు ( ఆగస్టు 3 మరియు 4న) జరిగే రోజు ఉదయం 6గం.కి జేఎన్ స్టేడియం హనుమకొండలో రిపోర్ట్ చేయాలని, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి గోపాల్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మాటూరి వినోద్, వెంకటరమణ, సాంకేతిక అధికారులు రఘువీర్ సింగ్, సునీల్, మల్లేష్, సాయి మల్లికార్జున్, నవీన్, గణేష్, అచ్యుత్, కరుణాకర్, అనిత, అజయ్ కుమార్, గణేష్, కౌశిక్, గురునాధ్, నిఖిల్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్ ని కలిసిన గోపాలపురం తెలుగుదేశం పార్టీ నాయకులు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 21 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి**



గజపతి రాజు వంశ వారసులు కేంద్ర విమానయాన శాఖ మాజీ మంత్రివర్యులు పూసలపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్గా నియమించబడిన సందర్భంగా వారిని విజయనగరంలో వారి బంగ్లాలో మరియు విజయనగరం ఎంపీ కలిసేట్టి అప్పలనాయుడు ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అందజేసిన గోపాలపురం ఏ ఎం సి చైర్మన్ యుద్దనపూడి బ్రహ్మ రాజు, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ ,పార్టీ నాయకులు గంగాధర్ రావు ,పాతూరి సహృదయ పాల్గొన్నారు.

## సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన సినిమా హీరో అబ్బవరం కిరణ్





**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 21**

రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో రాయచోటి వాస్తవ్యులు సినిమా యంగ్ హీరో అబ్బవరం కిరణ్ రాయచోటికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి,టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా ప్రసాద్ బాబు కిరణ్ కి శాలువ కప్పి సన్మానించి మంచి మంచి స్క్రిప్టులతో, విభిన్నమైన పాత్రలతో మంచి సినిమాలు తీయాలని సినిమా రంగంలో పెద్ద హీరోగా పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నట్లు సుగవాసి ప్రసాద్ బాబు తెలియజేశారు

# లక్కీరెడ్డిపల్లెలో నిఖా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జులై 21**



రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లెలో పి జి ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన లక్కిరెడ్డిపల్లె వాస్తవ్యులు జనాబ్ సయ్యద్ జలీల్ మనవరాలు నూర్ -ఏ-ఫలక్ వెడ్స్ షేక్ నజీర్ హుస్సేన్ నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ మహేశ్వరి మల్లాలమ్మ దేవస్థానం బోనాలు కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 21**



ఆదివారం రోజు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మాసాపేట సుగవాసి రాజారామ్ హైస్కూల్ ప్రక్కన వెలిసిన శ్రీ మహేశ్వరి మల్లాలమ్మ దేవస్థానం నందు బోనాలు కార్యక్రమానికి మేదరసంఘం సభ్యులు ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్భంగా మేదర సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికి అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈకార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# టైటిల్ వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీగా ఎల్ రాములు.



**జన సముద్రం న్యూస్ జులై 21 పుల్లలచెరువు.**

వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీగా మండల కేంద్రమైన పుల్లలచెరువు గ్రామానికి చెందిన, సీనియర్ నాయకులు, మల్లా పాలెం ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు ను అధిష్టానం నియమించింది. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన లింగంగుంట్ల రాములు ను,, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు

# అంగరంగా వైభవంగా విందు కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి. పోటెత్తిన ప్రజలు..

- **జిల్లా నలుమూలల నుండి వచ్చిన అభిమానులు కార్యకర్తలతో ఉదయం 11 గంటలకే విందు ప్రారంభం**

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ జులై 21**





ఆదివారం చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం, బోరెడ్డిగారిపల్లెలో జరగనున్న శ్రీ విరుపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇచ్చే విందు కార్యక్రమం ఉదయం 11.00 గంటలకు ప్రారంభించిన మంత్రి కుటుంబ సభ్యులు.. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అధికారులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ప్రజలు భారీగా పాల్గొన్నారు....